సూర్య
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | పేజీలు 8

# ఏపీ గవర్నర్‌కు ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం లభించింది. రెండు రోజులు పర్యటన నిమిత్తం గురువారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పీ

## వైకాపా అభ్యర్థి మోహిత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియకు...

# పోటెత్తిన ప్రజానీకం

- మండు టెండలను సైతం లెక్కచేయక తరలివచ్చిన జనంతో కిక్కిరిసిన రహదారులు
- డప్పుల మోత, బాణసంచా పేలుళ్ళతో దద్దరిల్లిన భారీ ర్యాలీ
- తనయుడి నామినేషన్‌లో తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
- ప్రముఖులు టీటీడీ చైర్మన్ భూమన, మంత్రి రోజా, ఎమ్మెల్సీ సిపాయి, ఎంపీ రెడ్డప్ప హాజరు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి వైకాపా అసెంబ్లీ అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ.. ఎన్నికల అనంతరం విజయోత్సవ వేడుకగా ఉందని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ వేడుకకు చంద్రగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆరు మండలాలు చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం, తిరుపతి రూరల్ నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పోటెత్తారు. మండు టెండలను సైతం లెక్కచేయక తరలివచ్చిన ప్రజానీకంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. భారీ క్రేన్ లతో భారీ మాలలతో పార్టీ శ్రేణులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని సత్కరించారు. డప్పుల మోత మోగింది.. బాణసంచా పేలుళ్ల నిర్విరామంగా కొనసాగాయి.. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వైసిపి జెండాలు రెపరెపలాడాయి. జై జగన్ నామస్మరణతో అభిమానం ఉప్పొంగింది. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు వెల్లువెత్తాయి. గురువారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ జనజాతరను తలపించింది. మహిళలు అడుగడుగున హారతులు పట్టారు. తొండవాడ, చెర్లోపల్లి, తుమ్మలగుంట, గాంధీపురం వద్ద ఘనంగా ఆహ్వానం పలికారు. మహిళలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల్లో జోష్ నెలకొంది. యువత కేరింతలు ఆకాశాన్నంటాయి. జానపద కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పట్ల ఆధరణ, జగన్ మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి విధానాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం పట్ల అభిమానం ఏమాత్రం తగ్గలేదని ప్రభంజనంగా తరలివచ్చిన ప్రజలు రుజువు చేశారు. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబ సమేతంగా

మిగతా 2



నామినేషన్ వేస్తున్న చంద్రగిరి వైకాపా అభ్యర్థి మోహిత్ రెడ్డి, హాజరైన వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు



నామినేషన్ వేస్తున్న చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని, వేలాదిగా హాజరైన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,

## చంద్రగిరిలో జనజాతర...

# అట్టహాసంగా పులివర్తి నాని నామినేషన్

- 40 వేల మందికి పైగా హాజరైన టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు.. పసుపు, తెలుపు, కాషాయ మయమైన రాయలచెరువు రోడ్డు
- జై నాని.. జైజై నాని అని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు... ఎమ్మెల్యే చెవిరెడ్డి కుట్రలు తిప్పికొట్టిన కార్యకర్తలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ఎక్కడ చూసినా జనం.. ఎటువైపు చూసినా జనం.. పసుపు, తెలుపు, కాషాయం జెండాలతో రంగుల హరివిల్లు నెలకొంది. నింగినంటే నినాదాలతో నామినేషన్ ర్యాలీ మహోత్సవం హోరెత్తింది. జై నాని.. జైజై నాని నినాదాలతో దిక్కులు పిక్కటిల్లాయి. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం.. ర్యాలిలో మేళతాళాలు.. డప్పు వాయిద్యాలు, ఆనందోత్సాహాల మధ్య నామినేషన్ మహోత్సవ కార్యక్రమం కొనసాగింది. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 6 గంటలకు చంద్రగిరిలోని నాగాలమ్మ ఆలయం, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ కూడలిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రఘునాథ్ రిసార్ట్స్‌లోని ఆయన స్వగృహంలో గోపూజ కార్యక్రమం చేపట్టారు. అక్కడి నుంచి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అగ్రహారం ( సదరన్ స్పైస్) కూడలి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. 40 వేల మందికి పైగా టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో

05 పేజీలో

# అట్టహాసంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నామినేషన్

- వేలాది మందికిపైగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే కిలివేటి”
- 75 వేల పైచిలుకు మెజారిటీతో ఎమ్మెల్యే కిలివేటి విజయం సాధించడం ఖాయం అంటున్న విశ్లేషకులు



సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న కిలివేటి సంజీవయ్య

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య నామినేషన్ దాఖలు చేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని విజయ గణపతి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న సంజీవయ్య సూళ్లూరుపేట తహశీల్దార్ కార్యాలయంలో 11 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. నాయుడుపేట పట్టణము సుమారు 180 కార్లతో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా సంజీవయ్యకు నీరాజనాలు పలుకుతూ అభినందనలు తెలిపారు. సూళ్లూరుపేటకు చేరుకునే సమయానికి సులూరుపేటలోని వైసిపి నాయకులు

మిగతా 2లో




## మన దేశాన్ని దోమల రహిత దేశంగా మారుద్దాం



**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** మసూచి వ్యాధిని కట్టడి చేసినట్లు, మన మలేరియా వ్యాధి సో కాకుండా మనం మన దేశాన్ని దోమల రహిత దేశంగా మారుద్దామని వైద్యాధికారులు చైతన్య, చంద్రకళ వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 25 గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దొరవారిసత్రం పిహెచ్ సి వైద్య సిబ్బంది మండల కేంద్రంలో దోమల నిర్మూలన అవగాహన ర్యాలీనిర్వహించారు. దోమలను నిర్మూలిద్దాం.మలేరియా వ్యాధిని కట్టడి చేద్దాం, దోమతెరలు వాడుదాం.దోమలను నివారిద్దాం, వేపాకు పొగ, దోమలకుసెగ, దోమలు పుట్టకూడదు.కుట్టకూడదు అనే నినాదాలతో అవగాహన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.మన దేశం కూడా దోమలరహితదేశంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తూ, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రధానంగా ఉత్పత్తికి ప్రధాన స్థావరాలైన నీటి నిల్వలు లేకుండా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ,సంపూర్ణమ్మ, పీహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ విజిటర్ మైథిలి, ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, ఎల్ టి మురళి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, విజయ్ కుమార్, వెంకటయ్య, ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుపై ఓటు వేయండి .. అభివృద్ధికి తోడ్పడండి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం, గోపిశెట్టిపల్లి పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థి రమేష్ బాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాలు అందించి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దెయ్యాల రమేష్ బాబు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన వాగ్దానాలలో ఏ ఒక్కటి వదలకుండా కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా అమలు చేశారని,పేద బడుగు బలహీన వర్గాలు ఈ రాక్షస పాలనలో కష్టలు పెరుగి పోతూ రాష్ట్ర ప్రజలు విసిగిపోతున్న తరుణంలో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, పోచారెడ్డి శివారెడ్డి, యుగంధర్ రాజు తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** చిత్తూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి రెడ్డప్పను వెదురుకుప్పం మండలం మాంబేడు మాజీ ఎంపీటీసీ బండి రోసిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం మండలంలోని గంటా వారి పల్లి గ్రామానికి ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప రావడంతో ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఎంపీ అభ్యర్థిగా తిరిగి గెలిపించుకుంటామని వారు ఎంపీకి హామీ ఇచ్చారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైకాపాలోకి వలసలు



వైయస్సార్ పార్టీలో చేరుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ మండలాల నుండి తెలుగుదేశం కార్యకర్తలు వైఎస్సార్ పార్టీలో చేరడం జరిగింది. శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామానికి చెందిన అక్కుపల్లి కృష్ణయ్య యాదవ్, ఆమండూ రుకు చెందిన చావల రమణయ్య తెలుగు దేశం పార్టీ నుండి వైకాపా తీర్థం పుచ్చుకు న్నారు. తొట్టంబేడు మండలం చేమూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పుల్లయ్య,చంద్రయ్య అలగే మామిడిగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎద్దులపూడి శ్రీనివాస్ యాదవ్, వెంకటరత్నం యాదవ్, తిరుమల యాదవ్, వంశీ, వారి అనుచరులు వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. వైకాపాలో చేరిన వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గంగయ్య యాదవ్, జయరాం యాదవ్, దయాకర్ యాదవ్, పాడి చంద్రా యాదవ్, చేరి నాగేశ్వరరావు, శీను యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పై అవగాహన

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం గూడూరు పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఎం.హెచ్.వో మస్తానమ్మ మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం, మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నీరు నిల్వలు లేకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రోహిణి, రామరాజు, శ్రీనివాస రావు , గోపి , ఆరోగ్య కార్యకర్త లు, అషాలు , తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన ప్రజానీకం

(మొదటి పేజీ తరువాయి...)

గురువారం వేకువజామున తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామిని, చాముండేశ్వరి దేవి, చంద్రగిరి మూలస్థానమ్మ, చంద్రగిరి నాగాలమ్మ ఆలయాలలో అమ్మవారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకుల నుంచి నామినేషన్ పత్రాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందుకున్నారు. క్రిస్టియన్ మత పెద్దలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించారు. అంతకుముందు తల్లిదండ్రులు చెవిరెడ్డి లక్ష్మీ భాస్కర్ రెడ్డి ఆశీర్వాదం అందుకున్నారు. అల్లారుముద్దుగా చూసుకునే నానమ్మ విజయోస్తు అంటూ దీవెనలు అందించారు. నాగాలమ్మ ఆలయం వద్ద పూజలు అనంతరం తరలివచ్చిన ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. అభివాదం చేస్తూ విధేయతను కనబరిచారు. నాగాలమ్మ ఆలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్దకు చేరుకున్నారు. భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నిర్ణీత గడువులో తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు. నామినేషన్ ర్యాలీలో ప్రముఖులు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మంత్రి రోజా, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. వీరంతా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల గుండెల్లో స్థానం పదిలం చేసుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో జగన్ ప్రభంజనం ఖాయమని స్పష్టం చేశారు. 175 కు 175 స్థానాల్లో విజయం తథ్యమని వెల్లడించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నా బలం, బలగం నా నియోజకవర్గ ప్రజలు.. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు.. మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదించండి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకు అంకితమవుతానని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మీకు జీవితకాలం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా చంద్రగిరి







నియోజకవర్గంలో సంక్షేమాభివృద్ధికి సంకల్పించామన్నారు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కరోనా కాలంలో, వరదల సమయంలో మా నాన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నేను, నా కుటుంబ సభ్యులైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజలకు అండగా నిలిచామన్నారు. సంక్షేమాభివృద్ధి, నిస్వార్థ ప్రజాసేవ చేయడం మా నిజాయితీగా వెల్లడించారు. మునుపెన్నడూ లేనివిధంగా కనీవినీ ఎరుగని రీతిలో సీసీ రోడ్లు, కాలువలు నిర్మాణం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఏ మూలకు వెళ్ళినా అభివృద్ధి కనిపిస్తుందన్నారు. తాము రాజకీయాలలో ఉన్నంత కాలం ప్రజల కోసం కష్టపడతామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల హామీలకు మోసపోవద్దని హితవు పలికారు. చరిత్రలో నిలిచిపోయేలా నియోజవర్గంలో రూ.900 కోట్ల నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టించామన్నారు. సీఎం జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలో కేవలం సంక్షేమమే కాదు అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరిగిందన్నారు. అవినీతి, అక్రమాలు, వివక్షకు తావు లేకుండా పరిపాలన కొనసాగించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా, వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగ నిర్మూలన, మహిళా సంఘాల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల తో పాటు కాపు, బీసీల సంక్షేమానికి ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడ్డారని వివరించారు. గ్రామ సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ, ఇంటి వద్దకే రేషన్, పెన్షన్ లు అందిస్తూ ప్రజల మన్ననలు పొందారని వెల్లడించారు. ఆరోగ్య సమస్యలకు ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశాలను కల్పించారని తెలియజేశారు. అంగన్వాడి, హొంగార్డులు, ఆశ వర్కర్లు, సానిటరీ వర్కర్లతో పాటు ఇతర కార్మికులకు వేతనాల పెంపు చేసిన ఘనత ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. చేసిన పనులు, ప్రవేశ పెట్టిన పథకాలు అనేకం.. ఫలితాలు అపారం అని అభివర్ణించారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న మళ్ళీ సీఎంగా, సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు తప్పక ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా మీకు అందుబాటులో ఉండే చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి అత్యధిక మెజారిటీతో మీ బిడ్డగా ఆశీర్వదించాలని వారు విన్నవించారు. ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప ను అఖండ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నామినేషన్

(మొదటి పేజీ తరువాయి...)

సుమారు 4000 మంది జనాభాతో కిలివేటి సంజీవయ్యకు ఘన స్వాగతం పలికారు. అంగరంగ వైభవంగా సంజీవయ్య నామినేషన్ దాఖలు చేయుటకు మండుటెండ లెక్కచేయకుండా నాయకులు అభిమానులు కార్యకర్తలు సంజీవయ్య నామినేషన్ దాఖలు చేయుటకు తరలిరావడం జరిగింది. అనంతరం సంజీవయ్య తాసిల్దార్ కార్యాలయంలో తమ నామినేషన్ ను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జననేత జగనన్న రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరకాలం గుర్తుండిపోయే విధంగా పేద బడుగు బలహీన వర్గాలకు పార్టీలకు వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేసి నేడు తిరిగి మళ్లీ ఎన్నికలలోకి వచ్చి మీ కుటుంబంలో మీకు మేలు జరిగి ఉంటే మీ బిడ్డగా మీరే జగనన్నకు సైనికులుగా పనిచేయాలని పిలుపునివ్వటం ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని ఆయన అన్నారు. నేడు రాష్ట్రములో అభివృద్ధి చెందింది లేనిది రాష్ట్ర ప్రజలకు తెలుసని ప్రతిపక్ష నాయకులు కళ్ళు మూసుకొని అభివృద్ధి జరిగినచోట అభివృద్ధి జరగలేదని చెప్పటం సిగ్గుచేటని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని ఆయన తెలిపారు. నేడు రాష్ట్రములో మహిళలకు పెద్దపీట వేస్తూ విద్య వైద్యం వ్యవసాయానికి పెద్దపేట వేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని కేంద్ర సర్వేలో తెలిసిందని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వదిలేసి పక్క రాష్ట్రాలలో దాక్కున్న 40 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉండి. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి చేశాడో ఒక్కసారి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మరని అది తెలిసిన బాబు అన్ని పార్టీలను కలుపుకొని ఎన్నికల యుద్ధానికి వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఎన్ని పార్టీలు ఏకమైన ప్రజల అండ ఆదరణ ఉన్నంతవరకు చల్లని దేవుని దీవెన ఉన్నంతవరకు మీ అందరి ఆశీస్సులు ఉన్నంతవరకు జగనన్నకు ఎలాంటి లోటు లేదని ఆయన గుర్తు చేశారు. అనంతరం నామినేషన్ కి వేలాదిగా తరలివచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి. వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా .సుధాకర్ రెడ్డి. శ్రీ శ్రీ చంగాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి. వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. ఎన్ డి సి సి బి మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి. నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్లు. మండల కన్వీనర్లు. జేఏసీ నాయకులు. సంజీవన యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.





# సీఎంగా మళ్ళీ జగనన్నే ఉండాలి: కిలివేటి సంజీవయ్య

**జగనన్నకు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధం..**
**ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత జగనన్నదే..**



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే సంక్షే మ పథకాలు కొనసాగుతా యని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నాయుడుపేట ము న్సిపాలిటీ పరిధిలోని ఏ.ఎల్.సి. యం సెంటర్,మార్కెట్ ఏరియా, బజారు వీధులలో వైసీపీ నాయకులు కార్య కర్తలతో కలిసి సంజీవయ్య గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేస్తూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రజలకు వివరించారు. అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే.దక్కుతుందన్నారు.జగన న్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అమలు ద్వార ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు.ఎన్నికల వేళ కూటమి అభ్యర్థులు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు ఎవ రు నమ్మొద్దని కోరారు.జగనన్న ఇచ్చిన మాట ప్రకారం అర్హులైనా ప్రతి ఒక్కరికి 99 శాతం సంక్షేమ పథకాలు అందించిన జగనన్న ప్రభుత్వంకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు.పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డికే ప్రజల పట్టం కట్టి మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.ఎన్నికల ప్రచా రంలో అడుగడుగునా ప్రజలు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు హారతులు,పూలతో ఘనంగా జై జగన్ జై సంజీవయ్య అంటూ నినాదాలతో స్వాగతం పలికారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను,ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న గురు మూర్తినిఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం దీపిక వైసీపీ సీనియర్ నాయ కులు కామిరెడ్డి రాజారెడ్డి,కలికి మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,11వ వార్డు కౌన్సిలర్ పాపా రెడ్డి చంద్రారెడ్డి, కౌన్సిలర్లు షబ్బీర్ భాష,దారా రవి,సచివాలయ కన్వీనర్లు మారం రెడ్డి ముత్యాల్ రెడ్డి, సాధుమోహన్,వైసీపీ నాయకులు రాయపు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ఆకస్మిక తనిఖీ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని నెలబల్లి, చిల్లకూరు పంచాయతీ లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్న సందర్భంగా ఉపాధి పనులు చేస్తున్న కూలీలు సకాలంలో తమకు కేటాయించిన పనులను పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల కూలీలకు పనిచేసే ప్రదేశంలో త్రాగు నీరు, మజ్జిగ లాంటివి ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఎలాంటి సమస్య వున్న తమ దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే వాటిని పరిష్కారించే విధంగా చర్యలు చెపడతామన్నారు.ఆయన వెంట ఏ పి ఓ దయానంద్, నెలబల్లి క్షేత్ర సహాయకులు తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికలు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో విశ్వనాథ పుర అగ్ర హారం గ్రామంలో వైసిపి టిడిపి రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి వైస్ ప్రెసిడెంట్‌తో పాటు 100 మంది టిడిపిలో చేరారు. వారికి గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం, జనసేన ,బిజెపి కూటమి విజయమే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను, మేనిఫెస్టో లోని అంశాలను వారికి వివరించారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దాల సర్వోత్తమ్ రెడ్డి, రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్, ఉచ్చూరు రవీందర్ రెడ్డి, తూపిలి రాధాకృష్ణారెడ్డి ,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్స్ కలశాలలో జాబ్ మేళా

**- కలశాల ప్రిన్సిపాల్ వేంకట చలపతి**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం లోని స్థానిక సీతమ్స్ కలశాల నందు 27 ఏప్రిల్ 2024 తేదీన టెలీకాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సీతమ్స్ కలశాల ప్రిన్సిపాల్ వేంకటా చలపతి తెలిపారు. ప్రముఖ ప్రముఖ కంపెనీలు అయిన భారతి ఎయిర్టెల్, అమర్ రాజు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండియా సిమెంట్స్, వివిడిఎన్ టెక్నాలజీస్, వంటి సుమారు 20 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నారు. కావున ఉద్యోగార్థులు 27 తేది న సీతమ్స్ కళాశాల, మురకంబట్టు నందు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్, ఎన్. వెంకట చలపతి గారు తెలిపాటు. ఈ జాబ్ మేళా కు టెన్త్, ఇంటర్ మీడియట్, డిగ్రీ, డిప్లమా, యుజి, పిజి పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనవలసిందిగా సూచించారు. ప్రముఖ విద్యా సంస్థ సీతమ్స్ కళాశాల యొక్క 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ శ్రీ. కె. రంగనాదం , మేనేజింగ్ ట్రస్టీ డి ఏ. కల్ప , సెక్రటరీ డి కె బద్రి నారాయణ తెలిపారు.

# కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం

**- అబివృద్ధికి బాటలు వేద్దాం - జనసేన నేత దయారం, గురజాల ప్రతిమ**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న
జన సేన నేత దయారం, గురజాల ప్రతిమ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిద్దామని జమసేనా నేత దయారాం, గురజాల ప్రతిమ పిలుపుని చ్చారు. ఈ మేరకు గురువారం నగరంలోని 29 వ డివిజన్ పరిధిలోని రెడ్ క్రాస్ స్ట్రీట్, అబ్దుల్ కలాం స్ట్రీట్, మేసానికల్ గ్రౌండ్ విధుల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని, కుల మతాలు పార్టీలకు అతీ తంగా సుపరిపాలన అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నాగరాజు, బీజేపీ నేతలు చిట్టిబాబు, రామమూర్తి, టిడిపి నేతలు వైవీ రాజేశ్వరి, రాణి, వరలక్ష్మి, టీ నరేష్, వినోద్, మిట్టూరు అత్తు, షణ్ముగం, గిరి, వినయకత్, రాజశేఖర్ రెడ్డి, రేవతి, అను, లీలావతి, సబిత, వనజ, కల్పన, హరిత తదితరులు పాల్గొన్నారు.



జనరల్ అబ్జర్వర్ ఎం.డి షాధిక్ ఆలంను
మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ఎస్.షన్మోహన్

## జిల్లాకు విచ్చేసిన ఎన్నికల పరిశీలకులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో బాగంగా చిత్తూరు జిల్లాకు ఎన్నికల పరిశీలకులు ఎం.డి షాధిక్ అలం గురువారం విచ్చేశారు. ఇందులో భాగంగా ఆయనను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ చిత్తూరు నగరం లోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి భవనంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందించారు. ఎన్నికల పరిశీలకులు 172-చిత్తూరు, 173-పూతలపట్టు ఎస్. సి, 174-పలమనేరు 175-కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలను జనరల్ అబ్జర్వర్ ఎం.డి షాధిక్ అలం పర్యవేక్షణ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ తెలిపారు.

### పెద్దబ్బ నేతృత్వంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న మల్లికార్జున్ రెడ్డి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట గంగమ్మ గుడి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం రేణిగుంట లో జరిగిన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం ఉంచుకున్నారు. అనంతరం మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ నేడు నాతో పాటు నా సన్నిహితులు అనుచరులు సుమారు 50 మందికి పైగా టిడిపి పార్టీ లో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పంచాయతీ వార్డు మెంబర్ ఎంజిరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, టైలర్ నరసింహులు డాక్యుమెంట్ రైటర్ కిషోర్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో నారాయణ విజయభేరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్ టి ఎ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయభేరి మోగించాలని డి.జి.యం. కొండలరావు తెలిపారు. రాయపాటి పుష్కర్ 300కి 291 మార్కులతో మ్యాథ్స్, కెమిస్ట్రీలో నూటికి నూరు పర్సంటైల్తో మొత్తం మీద 99.99 పర్సంటైల్తో ఓపెన్ కేటగిరీలో 225వ ర్యాంకుతో పాటు అన్ని క్యాటగిరీలలో జ్యోష్మిత-2 దినేష్ ప్రసాద్-253, జస్వంత్-255,హితేష్ రాహుల్-274,వివేకానంద రెడ్డి-285, మునివెంకట రెడ్డి-324, ప్రకాష్-384, సాయిప్రసన్న-512, మైత్రిశ్రీ-553, తన్మయి కృష్ణ- 608, వివస్వత్-1629, నాగసుమేధ్-3819, బాలాజి-4712, రుత్విక్ రెడ్డి-4945, ఆదిత్య నివాస్-5303 వంటి టాప్ ర్యాంకులతో పాటు మొదటి వందలోపు -1, వేయిలోపు -12, ఐదువేలలోపు -28, పది వేలలోపు - 34 ర్యాంకులు సాధించారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను, డీన్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.



## ఆరణి శ్రీనివాసులు గెలుపే మా లక్ష్యం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపే రష్యంగా పనిచేస్తున్నామని 28 వ డివిజన్ కూటమి నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆరని శ్రీనివాసులు తీర్థకట్ట వీధి ఆకుతోట వీధి బెస్త వీధి ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం నేతలు బెల్లంకొండ సురేష్ జయ కుమార్ మధు భక్తవత్సలం రమేష్ భాషా చందు రమేష్ మురళీలు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఆరనిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# నేదురుమల్లి నామినేషన్లో జన ప్రభంజనం...



**వెంకటగిరి మేజర్ న్యూస్ :** వెంకటగిరి వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నామినేషన్ గురువారం నాడు సుమారు 50 వేల మంది పైగా వైసిపి శ్రేణుల మధ్య అట్టహాసంగా జరిగింది. ముందుగా నేదురుమల్లి నామినేషన్ కి బయలుదేరే ముందు తండ్రి జనార్ధన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తల్లి రాజ్యలక్ష్మి ఆశీస్సులు తీసుకుని, కుటుంబ సభ్యులతో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించి నామినేషన్ కి ర్యాలీ గా బయల్దేరారు. ఇంటి నుంచి ప్రచార రథం పైకి ఎక్కి బయటకు రాగానే అప్పటికే నేదురుమల్లి కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది ప్రజలను చూసి రాంకుమార్ రెడ్డి చలించిపోయారు. ముందుగా అనుకున్న ప్రకారం కేవలం 5 వేల మందితో నామినేషన్ ప్రక్రియ ముగించాలని అధికారుల నుంచి రాంకుమార్ రెడ్డి అనుమతి కూడా తీసుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా 50 వేల మందికి పైగా హాజరు కావడంతో నేదురుమల్లి రామజపంతో పట్టణం అంతా మార్మోగింది. నేదురుమల్లి బంగ్లా నుంచి కిలో మీటర్ దూరంలో ఉన్న మున్సిపల్ ఆఫీసు వద్దకు రోడ్ షో చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టేలా జన ప్రభంజనం నేదురుమల్లితో కలిసి అడుగేసింది. ఈ నేపథ్యంలో అశేష జనవాహిని మధ్య నామినేషన్ వేయడానికి రాంకుమార్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సర్పించి ప్రక్రియ పూర్తి చేశారు.

## మైనార్టీలకు అండగా నిలుస్తా - మాజీ మంత్రి

### మైనార్టీ నాయకున్ని పరామర్శించిన మాజీ మంత్రి అమర్



**పలమనేరు, మేజర్ న్యూస్ :** మైనారిటీలకు అండగా నేనుంటానని మొదటి నుంచి మైనారిటీల సంక్షేమం కోసం తమ కుటుంబం ఎప్పుడు ముందుంటుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణం మసీదు వీధికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు కమాల్ కు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఆయన గురువారం స్థానిక నేతలతో కలసి వెళ్ళి పరామర్శించారు. పలువురు మైనారిటి సోదరులు పలు అంశాలను ఆయనకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఆగిన పనులను పూర్తి చేయించాలని కోరారు. రానున్న ఎన్నికలలో ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా మైనారిటీలు ఈ ఎన్నికల్లో మీకు అండగా నిలుస్తారని మా అభివృద్ధి సంక్షేమానికి కృషి చేసిందెవరు అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. ఈ దఫా ఎన్నికల్లో మీ గెలుపుకు మేమంతా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలోని మైనారిటీల అభివృద్ధి కొరకు ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలను తీసుకొచ్చామన్నారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పనులన్నీటిని పక్కన పెట్టడం బాధాకరమన్నారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని భవిష్యత్తులో అధికారంలోకి వస్తే మరిన్ని కార్యక్రమాలను మైనారిటీల కోసం చేపడతామని పేర్కొన్నారు. ఇక రాజకీయ లబ్ధికోసం కొందరు మతపరంగా చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఈ నియోజకవర్గ మైనారిటీలు ఏ అంశంలోను అపోహలు పెట్టుకోవద్దని అన్ని విధాల తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చాంద్ భాష, సీనియర్ నాయకులు హనీఫ్, లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు జీలు, తదితరులు పాల్గొన్నారు.

# జీడి నెల్లూరును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తా

## - డిప్యూటీ సీఎం నారాయణస్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయనున్నట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి వెల్లడించారు. గురువారం మండలంలోని జక్కిదన సచివాలయం పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇంకా అభివృద్ధి చేయవలసిన పనులు ఉన్నాయని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులను చేయనున్నట్లు పేర్కొన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఏ శాసనసభ్యుడు చేయలేని అభివృద్ధిని తాను జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచినట్లు వెల్లడించారు. తన కుమార్తె కృపా లక్ష్మి గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిందని, తనను ఆశీర్వదించిన విధంగానే తన కుమార్తెను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. కృపా లక్ష్మి గెలిచిన వెంటనే నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో వెదురుకుప్పం నుండి తనకు అత్యధిక మెజార్టీ లభించిందని, ఇదే రీతిలో తన కుమార్తెను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, బండి హేమ సుందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎన్నికల



డిప్యూటీ సీఎంకు హారతులు ఇస్తున్న మహిళలు

ప్రచారం విజయవంతంగా జరిగిందని ఆయన కొనియాడారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అంతకుముందు ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప గంట వారి పల్లి గ్రామంలో ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జడ్పిటిసి చలం పాలెం సుకుమార్, ఎంపీపీ నాగరాణి, రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, గంగాధర నెల్లూరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేట ధనంజయల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బట్టి సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో డైరెక్టర్ రాణి, వైసీపీ నాయకులు ఉమా చంద్రారెడ్డి, బండి రోసి రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధూదన్ రెడ్డి విజయం తథ్యం : శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 23 వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైకాపా నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి అభ్యర్థి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి ఆదేశాల మేరకు 23 వార్డులో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం అని చెప్పి కార్యక్రమం నిర్వహించాం. ఈ సంక్షేమ పథకాలు నవరత్నాలు పథకాలు అని గడపగడపకు అందయని తెలియజేశారు. అన్ని వర్గాలు ప్రజలందరూ ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు, ఓసీలు అయినా కూడా అన్ని



వర్గాలు, ప్రతి ఒక్క కుటుంబంకి కూడా నవరత్నాలు పథకాలు అందినాయి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాయకుడు చెప్పని విధంగా మీ ఇంటి కి పథకం చేరి ఉంటే వైకాపాకి ఓటు వేయమని కోరుతున్నామని తెలిపారు. అటువంటి చెప్పే దమ్ము ధైర్యం ఉంటే ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్ర వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకరే అని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సైనికులకు పనిచేసి రాబోయే ఎలక్షన్ లో కచ్చితంగా శ్రీకాళహస్తి నియోజవర్గంలో గతంలో 38వేల మెజారీటతో బియ్యపు మధుసూదన్ రెడ్డి విజయం సాధించారు. అదేవిధంగా ఈ ఎన్నికలలో గతంలో కంటే కూడా రెట్టింపు మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా విజయం సాధించే విధంగా మన వైయస్సార్సీపీ నాయకులందరూ సైనికులకు సిద్ధంగా ఉన్నారు. ఎన్ని ప్రలోభాలు కూడా లొగ్గకుండా నిజాయితీగా పనిచేసే నాయకులు మధ్యలో గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు 23వ వార్డ్ ఇంచార్జ్ ఎంఆర్ మురళి యాదవ్, పుట్టం రాజా ముదిరాజ్, కంట ఉదయ్ కుమార్, మొగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఉత్తరాజ శ్రవణ్ కుమార్, షఫీ,జబ్బర్ బాయ్, భాష, షేక్ జిలాని భాష, శ్రీవారి సురేష్, గరికపాటి చంద్ర, ఆశ కిరణ్, వెంకటసుబ్బయ్య, వేలూరు రమేష్, బలరాం, గిరి ప్రసాద్ గౌడ్, మోహన్, జయ్ శంకర్, షేక్ షఫీ, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రైట్ ఆఫ్ వైఎస్ఆర్ పార్టీ ఎన్నికల ప్రచారంలో అంజూరు తారక శ్రీనివాసులు

## బోయకొండ హుండీ లెక్కింపు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం, శక్తిపీఠం, బోయకొండ గంగమ్మ దేవస్థానములో గురువారం జరిగిన హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఆదాయం 63 రోజులకుగాను నగదు రూపంలో రూ.74,79,61500, బంగారు 42 గ్రాములు, వెండి 540 గ్రాములు, యూస్ ఐదు డాలర్ నోటు ఒకటి, యూయస్ ఒకటి నోట్లు రెండు, ఓమన్ వందబైసా నోటు ఒకటి, నోటీ , కెనడా 5 సింక్యూ డాలర్ ఒకటి, కెనడా ఐదు విజింట్ డాలర్ 1,సౌది అరేబియా రియల్ నోటు ఒకటి, శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానం ఆదాయం రూ.53,046.00 వచ్చాయి. లెక్కింపునకు దేవస్థాన ఛైర్మన్ వి. నాగరాజ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు కే.హైమావతి, భాస్కర్ రెడ్డి, బుడ్డమ్మ, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి చంద్రమౌళి, ఆలయ ప్రధాన అర్చకులు, కుప్పం గ్రూపు దేవస్థానముల కార్య నిర్వహణాధి కారి వై.వి.చలపతి, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఐసిఐసిఐ బ్యాంకు, దిగువపల్లి వారు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.





## జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగులు

**ప్రజాబలంతోనే ఒంటరిగా జగన్మోహన్ రెడ్డి పోటీ**
**పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే జగన్ మోహన్ రెడ్డి గేయం**

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో వసంతాపురం గ్రామపంచాయతీ నందు సర్పంచ్ రజనీకాంత్ ఆధ్వర్యంలో ధర్మరాజుల దేవాలయం నుంచి ద్రౌపది అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమం భాగంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టి కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయానంద రెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాలలో వెలుగుల నింపాలన్నదే జగన్మోహన్ రెడ్డి ముఖ్య ద్యేయం అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకే వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రతి గడప గడపకు వెళ్లి ఎంతో ఆప్యాయతగా పలకరించి నేను మీ అందరి వాడను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే, సదా మీ నాయకుడును, ప్రజల కష్టాలను తెలిసిన నాయకుడను, మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకే వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరి, ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలన్నదే జగన్ మోహన్ రెడ్డి ఆశయమని ఓటర్లకు గుర్తు చేశారు . ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధి బాటలో నడిచే విధంగా ఆలోచన ఉన్న గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మీ గ్రామాలలో సమస్యలన్నీ గుర్తించి దగ్గరుండి సమస్య పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా తమ దృష్టికి తెలిపినట్లైతే వెంటనే సమస్య పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఒక్కసారి మీ బిడ్డకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపుతా ,మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు కర్పూర హారతులతో విజయానంద రెడ్డి కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి ,ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, వై ఆర్ సి పి సర్పంచ్ మధు రెడ్డి, మధుసూదన్ రాయల్ వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ ,శిలంబరసన్ రవీంద్రారెడ్డి, రాసన పల్లి ప్రకాష్ ఎక్స్ సర్పంచ్ రెడ్డప్ప, రేణు కుమార్, సుసింధర్ రెడ్డి , శ్రీరాములు, విశ్వనాథరెడ్డి, చిట్టిబాబు, కొత్తవల్లి సాయి ,వైసిపి కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ముగిసిన నామినేషన్ల పర్వం

**గూడూరు, మేజర్ న్యూస్:** మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి 21 మంది అభ్యర్థులు నామినేషన్ చేశారు. గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగిసింది. గూడూరు అసెంబ్లీ నియోజక వర్గానికి 21 మంది అభ్యర్థులు, 35నామినేషన్లు దాఖలు చేశారు. అందులో టిడిపి తరపున ఎనిమిది నామినేషన్లు వైసీపీ తరపున నాలుగు నామినేషన్‌లు దాఖలు చేశారు. చివరి రోజు గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పది 10 నామినేషన్లు వేశారు. శుక్రవారం నుండి నామినేషన్లు పరిశీలనా జరుగుతుందని రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ వెల్లడించారు.

# అట్టహాసంగా పులివర్తి నాని నామినేషన్

**(మొదటి పేజీ తరువాయి...)**

ప్రజలు, మహిళలు, యువత అడుగడుగునా సంఘీభావం తెలిపారు. యువత క్రేన్ సహాయంతో భారీ గజమాజలతో పులివర్తి నానిని సత్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

**నా గెలుపు ఖాయం:** చంద్రగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత పులివర్తి నాని మీడియా తో మాట్లాడుతూ.. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేశారంటూ,ర్యాలీ కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బంది పడిన వారికి క్షమాపణలు చెప్పారు. ఇదే స్ఫూర్తి పోలింగ్ రోజున కూడా కొనసాగించాలని పులివర్తి నాని కోరారు. నా గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. మెజార్టీ పైనే దృష్టి పెట్టమని ఎంతో ఆత్మ విశ్వాసంతో చెప్పుకొచ్చారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకం వమ్ము కాకుండా పని చేస్తాను అని పులివర్తి నాని ప్రజలకు మాట ఇచ్చారు.

**ఎమ్మెల్యే చెవిరెడ్డి కుట్రలు:** టీడీపీలో చేరికలు, ప్రజాదరణ చూసి ఎమ్మెల్యే చెవిరెడ్డి ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. ఒకే రోజు టీడీపీ, వైసీపీ నామినేషన్ దాఖలు చేస్తున్న విషయాన్ని పసిగట్టి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడమే కాకుండా తెలుగుదేశం పార్టీ జెండాను కాళ్లతో తొక్కారని అన్నారు. టీడీపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయబోతే రాళ్లతో దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ కుట్ర రాజకీయాలకు చెవిరెడ్డి ఆజ్యం పోస్తున్నారని దుయ్యబట్టారు. చెవిరెడ్డి నాటకాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. ఈసారి ఎన్ని కుట్రలు పన్నినా చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగరవేయడం తథ్యమన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

## రానున్న ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలవండి : ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల పాలనలో ప్రజలకు మంచి అభివృద్ధిని, సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్ అన్నకు మద్దతుగా నిలిచి, తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 33వ డివిజన్ 120, 121పోలింగ్ బూత్‌ల పరిధిలో కార్పొరేటర్ దూది కుమారి, శివా రాయల్ ఆధ్వర్యంలో అలాగే 32వ డివిజన్68, 69, 70, 71, 72 పోలింగ్ బూత్ ల పరిధిలో కార్పొరేటర్ తిరుత్తణి శైలజా వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. జగనన్న సంక్షేమ పథకాల గురించి ఆరాదీశారు. జగనన్న ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే, సంక్షేమ పథకాలు రెట్టింపు స్థాయిలో అందించాయని హామీ ఇచ్చారు. మా పాలన నచ్చితే తిరుపతి ఎమ్మెల్యే గా భూమన అభినయ్, పార్లమెంట్ సభ్యుడు గా గురుమూర్తి ని ఆశీర్వదించండి అని భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి చేశారు. భూమనకు ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, మల్లం రవిచంద్రా రెడ్డి, దూది శివా రాయల్, తిరుత్తణి వేణుగోపాల్, మద్దాలి శేఖర్ రాయల్, చైతన్య యాదవ్, లఫ్లీ వెంకటేష్, రాచవేటి రామ్మూర్తి, శీను, పలకల రామకృష్ణయ్య, విజయలక్ష్మి రాయల్, పవన్, శివాడి రాజశేఖర్, ఎన్ వీ రమణా రెడ్డి, రాధా, ఉషా, కల్పనా, పద్మనాభ రెడ్డి, అనిత, కేవీ పద్మజ, నరసింహా రెడ్డి,సుభాష్, ఇందిరా, నరసింహా, వేదం హరి, కంకణాల రమేష్ నాయుడు, మధు, దుండు ముఖేష్, పసుపులేటి సురేష్ రాయల్, దొరై రాజు, పునీత, కాంచన, శేషగిరిరావు, విజయ్ కుమార్, దుర్గం శ్రీని వాసులు రెడ్డి, ద్వారక నాగిరెడ్డి సతీష్ రాయల్, చరణ్ పాల్గొన్నారు. అలాగే సాయంత్రం 35వ డివిజన్, 108, 109, 110, 111 పోలింగ్ బూత్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్కాకుల దినేష్ రాయల్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. భూమన అభినయ్‌ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లం రవిచంద్రా రెడ్డి, మల్లంగుంట కరుణాకర రెడ్డి, చందు రాయల్, కిషోర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, గౌతమ్, గౌతం ఎస్ కే నాయుడు, మాధురి, పద్మ, కృపావతి, ముని లక్ష్మి, సేతుపతి, మణికంఠ, ఉమా, గయంత్, పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపునకు కృషి చేస్తాం



**గూడూరు రూరల్, మేజర్ న్యూస్ :** గూడూరు పట్టణంలోని టీడీపి కార్యాలయంలో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్‌ను గురువారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లిక్కర్ వర్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రంను అందచేశారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సమస్యలును ఎదుర్కొన్నామని చంద్రన్న ప్రభుత్వంలో అయినా మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీంతో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ టీడీపి ప్రభుత్వం రాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి - కమిషనర్



నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులు ఆదేశిస్తున్న నగరపాలకసంస్థ కమీషనర్ అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో నీటి సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు నగర కమిషన్ డా. జె అరుణ చెప్పారు. గురువారం ఉదయం కమిషనర్ 28వ వార్డు వినాయకపురం పరిధిలో తాగునీటి సరఫరాను పరిశీలించారు. నీటి సమస్య పై స్థానికలతో మాట్లాడారు. రెండు బోర్ల లో నీటి పరిమాణం తగ్గిపోవడంతో నీటి కి ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలుపగా కమీషనర్ ఈ విషయంపై అధికారులతో చర్చించారు. నీటి కొరత తలెత్తకుండా ప్రస్తుతం సరఫరా చేస్తున్న ట్రిప్పులకు అదనంగా ట్రిప్పులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం కమిషనర్ స్థానికంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మేజర్ మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించాలని ఆదేశించారు.

# నిబంధనల మేరకు నామినేషన్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** నామినేషన్ల స్క్రుటిని ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, రిటర్నింగ్ ఆఫీసర్స్ హ్యాండ్ బుక్ మేరకు సజావుగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత ఈఆర్ఓలను, అధికారులను ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రిటర్నింగ్ అధికారులు / అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల పరిశీలనపై సందేహ నివృత్తి సెషన్ ను ఎమ్మెస్ టీమ్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ను ఎన్నికల కమీషన్ నిర్వహించగా విని అనంతరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రేపు శుక్రవారం తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి, అసెంబ్లీ నియోజక



వర్గాలకి సంబంధించిన నామినేషన్ల స్క్రుటిని ప్రక్రియ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు, రిటర్నింగ్ హ్యాండ్ బుక్ మేరకు పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని నియోజక వర్గాల ఈఆర్ఓలు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ఆకస్మిక పరిశీలన

## నగర కమిషనర్ అరుణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వినాయకపురం పరిధిలో ప్రాథమిక పాఠశాలలోని 94,95 పోలింగ్ కేంద్రాలను ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ గురువారం ఉదయం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేర అన్ని సౌకర్యాలు ఉన్నాయా, ఎన్నికలకు సంబంది ంచిన అధికారుల ఫోన్ నెంబర్ల నమోదు వివరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, డీఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ

# ప్రచారంలో జోరందుకున్న కూటమి

## ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి, ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు గెలుపు లక్ష్యంగా ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా కూటమి ప్రచార జోరును పెంచారు. తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి వెలుగపల్లి వంప్రసాదరావు, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా గురువారం నియోజకవర్గ పరిధిలోని 112,113,114,115,118 బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిటీ ఇన్చార్జిలు భవాని నగర్ నుంచి వీధి వీధిన ఇంటింటికి కంపత్రాలు పంచుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలుగపల్లి వరప్రసాద్ రావు బిజెపి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ స్లోగన్స్ చేస్తూ ప్రచారం చేపట్టారు. టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నంసింహ యాదవ్ పాల్గొని ఇంటింటా తిరుగుతూ కరపత్రాల పంచి కోటమే అభ్యర్థులు గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి మునుశేఖర్ రాయల్, యూనిట్ ఇన్చార్జి సురేష్, 34వ డివిజన్ అధ్యక్షులు కిన్నెర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, డివిజన్లోని బూత్ ఇన్చార్జిలు చేజర్ల మనోహరచారి, భూపతి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కూటమి అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# కిలివేటి సంజీవయ్యను ఆశీర్వదించండి

## తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్

## ముమ్మరంగా చిలమత్తూరులో ఎన్నికల ప్రచారం

**నాయుడుపేట, సూర్య మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ప్రజలు మద్దతు పలికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి అన్నారు. గురువారం నాయుడుపేట మండలం చిలమత్తూరు



సర్పంచ్ సిహెచ్ కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో చిలమత్తూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. వారు ప్రతి గడపకు వెళ్లి ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చిలమత్తూరు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సంజీవయ్యకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. కిషోర్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని గుర్తు చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి పథకాలు అమలవుతాయని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మే నెల 13వ తేదీ జరిగిన ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థి కెలివేటి సంజీవయ్య, ఎంపి అభ్యర్థి మద్దెల గురుమూర్తిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాణేమ్మ, సురేష్, వెంకటేశ్వర్లు, అనిల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

### కరస్పాండెంట్ గుడ్లూరు మయూర్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** 2024లో జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్-1. జేఈఈ మెయిన్స్ సెషన్-2లో ఎంజీఎం జూనియర్ కాలేజ్ విద్యార్థి ఏ.వినయ్. సత్తా చాటారు. జేఈఈ మెయిన్స్‌లో సెషన్-1లో అర్హత సాధించి సెషన్ 2-లో కూడా అర్హత సాధించిన ఏ.వినయ్ మ్యాథమెటిక్స్‌లో- 97.46, ఫిజిక్స్ లో - 96.37 , కెమిస్ట్రీలో - 87.57 మొత్తం 95.52% శాతం మార్కులు సాధించి జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయ్యాడు. ఇంటర్మీ డియట్‌లో కూడా మొత్తం 978/1000 మార్కులు సాధించాడు. జేఈఈ మెయిన్స్ కి క్వాలిఫై అయినా విద్యార్థినీ ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ అభినందించి ప్రోత్సహి ంచారు. అలాగే ఎంజీఎం విద్యాసంస్థల్లో విద్యార్థిని, విద్యార్థులను ఎంతో ఉన్నతమైన శిఖరా లను అధిరోహించడానికి వాళ్లకు కావాల్సిన స్వయంకృషిని,పునాదిని మేము అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. జేఈఈ మెయిన్స్‌కి క్వాలిఫై అయి అర్హత సాధించిన ఏ.వినయ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన మా అబ్బాయికి ఎంజీఎం విద్యాసంస్థలు కృషి. పట్టుదల వల్ల సాధ్యమైందని ఈ సందర్భంగా ఎంజిఎం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీకాళహస్తిలో ఎ కాలేజీలో అర్హత జేఈఈ మెయిన్స్ సాధించలేదు అని మా ఎంజిఎం విద్యాసంస్థల్లో సాధ్యమైందని సగర్వంగా ప్రిన్సిపల్ సుబ్బ రత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ,ఎంజిఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బ రత్నం ,విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన విద్యార్థికి అభినందనలు

## వైకాపాలోకి పల్లంపేట సర్పంచ్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మండలంలోని పల్లంపేట గ్రామం, ముత్తుకూరు శ్రీను ఆధ్వ ర్యంలో సర్పంచ్ సిమల గోపాల్ యాదవ్, ఏం సుబ్రహ్మణ్యం అనుచరులు టీడీపీ నుండి వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైకాపాలో చేరిన వారికి కండువా వేసి వైయస్సార్ పార్టీలోకి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు వెంకటయ్య,కుమార్, ముని శేఖర్, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా కరాటే శిక్షణ కేంద్రం ప్రారంభం



సుమన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక తిరుచానూరు మార్గం పద్మావతిపురంలో జాతీయ కొచ్, మహీరా చోటాఖాన్ కరాటే శిక్షణా కేంద్రం నిర్వాహకుడు బి.సింహాచలం ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని గురువారం ప్రముఖ సినీనటుడు డాక్టర్ తల్వార్ సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నటుడు సుమన్ మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం, ఆత్మరక్షణకు చక్కటి దిక్సూచి కరాటే విద్య అని, ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు విద్యతోపాటు కరాటే నేర్పించి వారిలో మనోధైర్యం నింపాలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అనంతరం సినీ నటుడు సుమన్‌ను ఘనంగా సత్కరించారు. ప్రారంభోత్సవం అతిథులుగా దేవా, మురళీ, రమేష్, పాల్గొనగా కరాటే శిక్షకులు కుమార్, నవీన్, సోము, రత్నాకర్, వెంకటేష్, ముస్తాఫ్ శిక్షణ పొందుతున్న కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో నేడు మెగా జాబ్‌మేళా

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఎడ్యుకేషనల్ సొసైటీ, బి.సి.ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యము లో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, కుప్పం డిగ్రీ కాలేజీలో 27 ఏప్రిల్ శనివారం ఉదయం 8:30 నుండి సాయంత్రం 5:00 వరకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 25 పైగా ఈఐటి బ్యాంకింగ్, ఎడ్యుకేషన్ సెక్టార్, కోర్ కంపెనీస్ పాల్గొంటున్నాయని, ఇందులో సుమారు 1000 వరకు ఖాళీలు భర్తీ చేసప్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎస్.ఎస్.సి, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, ఎం.బీ.ఏ విద్యార్హత ఉన్నవారు పాల్గొనవచ్చని వార్షిక వేతనం సుమారు రూ.8 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జాబ్ మేళాకు వచ్చేటప్పుడు తమ పాస్ పోర్ట్ సైజు ఫొటోస్, డిగ్రీ సర్టిఫికెట్స్ జెరాక్స్ కాపీస్, బయోడేటా తీసుకురావాలని 63, కుప్పం బస్టాండ్ నుండి కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించబడిందన్నారు. 9603929625, 6303912518, 9542423396 వివరాలకు ఈ నంబర్‌ను సంప్రదించాలన్నారు.



## నేను రైతు బిడ్డను... ఆశీర్వదించండి

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన నామినేషన్ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున రావడం గెలుపుకు శుభ సూచకమన్నారు. అదేవిధంగా ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఆయన దృష్టి సాధించారు. తాను గెలుపొందిన వెంటఎ ప్రధానంగా గ్రామాలలో తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్లు పై దృష్టి సాధిస్తానన్నారు. పట ణాల్లో గ్రామాలలో 24 గంటలు తాగునీరు అందిస్తానన్నారు. తాను గ్రామాల్లో పర్యట నకు వెళ్ళినప్పుడు ప్రజలు తన దృష్టికి తెలిఎ న సమస్యలు ఇవే అని తెలిపారు. అందు



వలన తాను వీటిపై ఫోకస్ చేపడతానన్నారు. తాను రైతు కుటుంబం నుండి వచ్చిన వాడిన ని మీ ఆదరాభిమానాలు చూస్తుంటే తనకు ఆనందం కలుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సాధిస్తానన్నారు. ఈనెల 26 బెంగ ళూరులో జరిగే ఎన్నికలు పూర్తి అయిన వెంటనే కోలార్ ఎమ్మెల్యే కొత్తపల్లి మంజు నాథ్ అన్న పలమనేరులోనే ఉంది తన గెలుపుకు కృషి చేస్తారన్నారు. అదేవిధంగాఒక దళిత కుటుంబానికి చెందినఎంపీ అభ్యర్థి జగపతిని ఏపిపి సిసి అధ్యక్షురాలు షర్మిల నియమించడం జరిగిందన్నారు. అందువలన నియోజకవర్గంలోని ప్రజలు ఒక ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బివిఎం శివశంకర్ కు రెండవ ఓటు ఎంపీ అభ్యర్థి జగపతికి ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. నిన్న జరిగిన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పై రోజ్, మణి, దొరసామి, ఖాదర్ బాషా, రవీంద్రారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ రావాలంటే... బాబు రావాలి

**కుప్పం, మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే మళ్లి చంద్రబాబు సీఎం కావాలని... తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చెక్కు నత్తం మణి పేర్కొన్నారు. కుప్పం మండలం అడవి బూదుగూరు గ్రామంలో గురువారం తెలుగు యువత ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. మొట్టమొదటిసారిగా ఓటు వేయనున్న యువతను కలవడంతో పాటు నిరుద్యోగ యువతను కలిసి ఈసారి చంద్రబాబుకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. జాబ్ క్యాలెండర్ పేరిట జగన్ యువతను నమ్మించి మోసం చేశారని యువత టిడిపికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



## జీడీ నెల్లూరుకు 15 నామినేషన్లు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల చివరి రోజు జీడు నెల్లూరు నియోజక వర్గంకు 12 మంది అభ్యర్థులు 15 నామినేషన్లు సమర్పించినట్లు ఆర్వో వెంకట శివ తెలిపారు. వైసిపి తరపున కృపా లక్ష్మి, ఆల్ ఇండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ తరపున మురళి, ఆల్ ఇండియా నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున రమేష్ బాబు రెండు సెట్లు, రవికుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, సమా జ్వాది పార్టీ తరపున గుణశేఖర్, స్వతంత్ర అభ్యర్థిగా కరుణశ్రీ, టిడిపి పార్టీ తరపున మన స్వామి తామస్ రెండు సెట్లు, విదుతులై చిరుతగైల్ కచ్చి పార్టీ తరపున యసు, వైసిపి మరియు స్వతంత్ర పార్టీ తరపున దేవరాజ్ రెండు సెట్లు, బహుజన సమైక్య పార్టీ తరపున భాస్కర్, కృపావతి స్వతంత్ర అభ్యర్థిగా, స్వతంత్ర అభ్యర్థిగా కృపవతి నామినేషన్లను దాఖల చేసినట్లు ఆర్వో తెలిపారు.

## వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటన

**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని 1, 2, 3, 4, 5, 6, 7, 24, 26 వార్డుల్లో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఇంటింటికి వెళ్లి పాంప్లెట్లను పంచి ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యేకి, రెండవ ఓటు ఎంపీకి వేయాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. వార్డుల్లో ఎమ్మెల్యేకి ప్రజల ఆదరణ చూస్తుంటే ఎన్నికల్లో గెలుపు తథ్యమని అందరూ భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వివిఎస్ బోస్, గణేష్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ పవిత్ర మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ ఎస్‌కేఎస్ జాఫర్,సి.వి కుమార్, సింగల్ విండో అధ్యక్షులు,రఘునాథ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వినిత కోటా జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో 4 మండలాల్లో నాయకులు, జనసైనికులు , వీర మహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి 14 చోట్ల కేక్ కట్టింగ్, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని గోశాల నందు గోవులకు దానా అందించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రేడ్, జ్యూస్, పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయం, బిక్షాల గాలి గోపురం వద్ద అన్న దానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా కాలనీ నందు కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బంగారమ్మ కాలనీ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. తొట్టంబేడు పంచాయతీ అమ్మ ఆశ్రమం నందు వృద్దులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఏర్పేడు టౌన్ నందు కేక్ కటింగ్ అన్నదానం నిర్వహించారు. ఏర్పేడు మండలం, వికృత మాల ఆశ్రమం నందు కేక్ కటింగ్ చేసి, స్నాక్స్ అందించారు. రేణిగుంట మండలం అక్షయ క్షేత్రం అందు బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. రేణిగుంట పట్టణం బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణం పార్టీ కార్యాలయంలో వినుతకి శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మండలాల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వినిత

## ఒలంపియాడ్‌లో రాయలసీమ విద్యార్థుల ప్రతిభ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 జనవరిలో హరి యాంట్ పబ్లికేషన్స్ నిర్వహించిన నేషనల్ ఒలింపియాడ్ ఎగ్జామ్స్ ఫలితాలు ఏప్రిల్‌లో విడుదలైనాయి. ఈ ఫలితాలను శ్రీకాళహస్తి పట్టణం రాయలసీమ జూనియర్ కళాశాల విద్యార్థులు గణిత శాస్త్రంలో ఎస్.కె. అఖియాకు నేషనల్ ర్యాంకు-1 కె.పృథ్వీరాజ్‌కు నేషనల్ బ్యాంక్-3 సాధించారు. ఈ ఒలింపియాడ్ ఎగ్జామ్‌ను మొత్తం 50 మంది రాయగా ఇందులో 23 మందికి నేషనల్ ర్యాంకులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ జయభారత రెడ్డి1 ర్యాంకు సాధించిన ఎస్.కె అఖియాకు. మూడో ర్యాంకు సాధిం చిన కే పృథ్వీరాజ్‌కు మెడల్స్. సర్టిఫికెట్లు అందజేశారు. మిగిలిన 23 మంది విద్యార్థులు కూడా సర్టిఫికెట్స్ అందజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులందరూ అభినందనలు తెలియజేశారు.


సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్న వైస్‌ప్రిన్సిపాల్

## టీడీపీ కళకళ.... వైసీపీ వెలవెల - బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి వలసల కొనసాగుతున్నాయి. శ్రీకాళహస్తి మండలం గొల్లపల్లి. రేణిగుంట పట్టణం నుంచి 100 మంది టీడీపీలో చేరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ - జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. శ్రీకాళహస్తి మండలం గొల్లపల్లి గ్రామం నుంచి భూపతి, శివకుమార్, భాస్కర్, అరుణాచలం, రాజశేఖర్, వెంకటరమణ, బాబు, జానకి రామ్, రాజా, వేంకటాద్రి, వెంకటేష్, మున స్వామి, ప్రసాద్, 50 మంది టీడీపీలో చేరారు, రేణిగుంట మండలం రేణిగుంట పట్టణం నుంచి రేణిగుంట వైసీపీ వార్డు మెంబెర్ జగన్, వారి సతీమణి విజయలక్ష్మి 50 మంది టీడీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకా లు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపుకు కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.


టీడీపీలోకి చేరిన వైకాపా కార్యకర్తలు

## 27న పాలిసెట్ ప్రవేశ పరీక్ష



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలినిర్వహించే పాలి సెట్ -2024(పాలి టెక్నిక్ ప్రవేశ పరీక్ష) ఈ నెల 27న నిర్వహించ నున్నట్లు జిల్లా పాలి సెట్ కో - ఆర్డినేటర్ డాక్టర్ జేమ్స్ ఎన్, కళా శాల ప్రిన్సిపాల్ జగన్నాద రావులు తెలిపారు. జిల్లాలో కుప్పం, పలమనేరు కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తామ న్నారు. కుప్పంలో 2 కేంద్రాలలో 561 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరించారు. డాక్టర్ ప్లేసి జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలి టెక్నిక్ కేంద్రంలో 281 మంది, ప్రభుత్వ బాలుర కేంద్రంలో 280 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరిం చారు. అలాగే పలమనేరులో 5 కేంద్రాలలో 1243 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పలమనేరు మహిళా పాలి టెక్నిక్, జడ్ పి బాలికల హైస్కూల్, ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్షల నిర్వహణ పై పలమనేరు, కుప్పం ఆర్‌డిఓలు దిశా నిర్దేశం చేశారని వివరించారు. పరీక్షలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారని, హాజరయ్యే విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్ష కేంద్రం వద్దకు చేరు కోవాలని సూచించారు. ఒక్క నిముషం ఆలస్యం అయినా అనుమతించమని స్పష్టం చేశారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని సూచించారు. హాల్ టికెట్,అప్సర హెచ్ బి పెన్సిల్, షార్ప్ నర్, ఎరసర్, లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ లను తీసుకు రావాలన్నారు., ప్రభుత్వ పాలిటెక్నిక్ నందు 1.4.2024నుండి 24.4.2024వరకు పాలీసెట్ 2024 పదోతరగతి పరీక్షకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులకు సాంకేతిక విద్యాశాఖ మంగళగిరి ఉచిత స్టడీ మెటీరియల్ అందించారు.

# మోహిత్‌రెడ్డి విజయం సాధించాలి

**అలిపిరిలో**
**వైసీపీ నాయకుల ప్రత్యేక పూజలు**

**501 కొబ్బరికాయలు కొట్టిన తుంటి సుధాకర్ యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయం సాధించాలని వైసీపీ నాయకులు తుంటి సుధా యాదవ్ ఆకాంక్షించారు. గురువారం మోహిత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆయన అఖండ మెజారిటీతో గెలవాలని మంగళంకు చెందిన వైసిపి నాయకులు తుంటి సుధా యాదవ్ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 501 కొబ్బరికాయలు కొట్టి శ్రీవారిని వేడుకున్నారు. తుంటి సుధాయాదవ్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ అధికారం చేపట్టేలా ప్రజలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ వైసీపీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు, అధ్యక్షులు రమేష్, వార్డు సభ్యులు శ్రీరాములు, ప్రదీప్, శ్రావణ్, రాఘవులు, ప్రసాద్, చెవులు, మణికంఠ, మురగ, నాగరాజు, డిల్లిప్రసాద్, సాయి, యశ్వంత్, రాజేష్, కార్తీక్, వినయ్, మస్తాన్ పాల్గొన్నారు.


కొబ్బరికాయలు కొడుతున్న వైకాపా నాయకులు

## జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి కృపాలక్ష్మి చెల్లెలు ఇందిరా ప్రియదర్శిని అన్నారు. కార్వేటి నగర్ మండలం కొటార్వేడు, గోపిశెట్టిపల్లి, పంచాయతీలలో ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సంక్షేమ పథకాలన్నీ అమలు కావాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేస్తే మరెన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ. నాయకులు జేమ్స్, ధనంజయవర్మ చందు రాజు, శేఖర్ రాజు, సర్పంచ్, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అబి. మానులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలకు స్వస్తి చెప్పాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

సమాజంలో పెరుగుతున్న కుటుంబ కలహాలకు స్వస్తి చెప్పాలని రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం పిలుపునిచ్చారు. గురువారం రాస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కుటుంబ సలహా కేంద్రం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక పోకడల వల్ల వివాహేతర బంధాలు పెరుగుతున్నాయని చెప్పారు. అలాగే యువ దంపతులలో కలతలు తలెత్తు తున్నాయని, ఈ నేపథ్యంలో కుటుంబ వ్యవస్థను పటిష్ట పరచడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. దీనికోసం సమాజంలో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ వి నాగరాజు, మానసిక నిపుణుడు డాక్టర్ ఎన్‌బి సుధాకర్ రెడ్డి, న్యాయ నిపుణుడు వి ఎస్ రంగనాధం, సభ్యులు జ సుధారాణి, డాక్టర్ వి నందిని, వై అంకమ నాయుడు, సి బాలాజీ రెడ్డి, పి.కవిత పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరత్నం

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కత్తిరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమశ్రీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మన పంతం మలేరియా అంతం చిన్న ప్రాణులు పెను ప్రమాదం దోమలను నిర్మూలిద్దం మలేరియాను అంతం చేద్దాం అనే నినాదాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

**వైసీపీ మండల ఉపాధ్యక్షులు నాగభూషణం రెడ్డి**

**సోమల, మేజర్ న్యూస్:** అర్హత ఒక్కటే ప్రమాణికంగా ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చాం అని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సర్పంచ్ జయరాం తెలిపారు. గురువారం మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీ సీ.వడ్డిపల్లెలో పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వలంటీర్ల, సచివాలయ వ్యవస్థ ద్వారా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్న పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధితో నియోజకవర్గంలో మండలాలు యాభై ఎళ్లు ముందుకు తీసుకోని వెళ్తారని తెలిపారు. ప్రతి ఒక్కరిని పేరు పేరున పిలిచే వ్యక్తులు, సమస్య ఉందంటే మనకంటే ముందుగానే స్పందించి పరిష్కరించే కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం అని తెలిపారు. ఇలాంటి వారిని మళ్లి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ ఈ పంచాయతీ నుంచే అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. సోమలలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రమణయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ ఎంపీటీసీ వసంతమ్మ, ఉప సర్పంచ్ వసంతమ్మ, సీనియర్ నేతలు సాంబయ్య, వెంకటరమణ, ఐలా సూరి, అడుసుపల్లె సురేంద్ర, నెల్లిమంద పంచాయతీలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వెంకటరమణ, సయ్యద్ బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సీనియర్ నేతలు ఐలా వెంకటరమణ, ఇక్బాల్ బాషా, శెట్టివారి నాగరాజ, చెన్నకేశవులు (కేసీ), ఖాదర్ బాషా,గౌస్ పీర్ సాహెబ్,కాలనీ శ్రీరాములు, రాంబాబు, తాతమల్లయ్య, ఖాజావల్లీ,గన్నా శ్రీకాంత్, పురుషోత్తం, గరుడప్పగారి సాంబయ్య, పొదలగుంటపల్లె సిద్దయ్య, మాజీ సర్పంచ్ సుజాత, మాజీ ఎంపీటీసీ రంగనాయకులు, గుంజి రమణ,ఎగువపల్లె బాలాజీ, సుబ్బుయాదవ్, సోమశేఖర్, గుట్టా కేశవ, బాలు పాల్గొన్నారు.







పవన్ కళ్యాణ్‌కు అభివాదం చేస్తున్న సుగుణమ్మ

## జనసేనకు ఘన వీడ్కోలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు రేణిగుంట విమానా శ్రయంలో ఘన వీడ్కోలు లభించింది. రాజంపేట కోడూరు నియోజకవర్గాల పర్యటన ముగించుకొని గురువారం రాత్రి తిరుగు ప్రయాణమైన జనసేనకు తిరుపతి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ మర్యాదపూర్వంగా కలసి సత్కరించారు. ఈ సందర్భంగా సుగుణమ్మతో పవన్ కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, టిడిపి నాయకులు ఉన్నారు.

## శ్రీరామచంద్రుని వైభవంగా పట్టాభిషేకం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ రాజ బంధువుల వీధి వెలసిన రాజరాజేశ్వరి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీ రామ చంద్రునికి వైభవంగా పట్టాభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఉభయ దాతలుగా శ్రీధర్ వర్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంజునాథ్ వర్మ, శేఖర్ రాజు, జయంతి రాజు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### చంద్రగిరి కూటమి... వైసిపి అభ్యర్థుల నామినేషన్ పర్వంలో

# ఇరు పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ

- ఒకరిపై ఒకరూ రాళ్లదాడికి దిగిన వైనం
- వైసీపీ కార్యకర్తలకు చిన్న చిన్న గాయాలు
- వైసిపి కారు అద్దాలు పగలగొట్టిన కూటమి కార్యకర్తలు
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్ :** ఏపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ పర్వం గురువారంతో కలిసింది. చివరి రోజు చంద్రగిరి నియోజకవర్గ కూటమి వైసిపి అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ పర్వం జరిగింది. దీనిలో భాగంగా ఇరు పార్టీల అభ్యర్థులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పులివర్తి నాని వారి నామినేషన్‌లో ముందస్తు సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేశారు. చివరగా బీఫారంతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని వారి నామినేషన్లను అందజేశారు. తిరుపతి రూరల్ ఎయిర్ బైపాస్ రోడ్డు నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా రోడ్డు మీదుగా అన్నమయ్య సర్కిల్ వైపు కూటమి నేతలు కార్యకర్తలు మహిళా నేతలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అటువైపు వైకుంఠపురం నుండి ఎంఆర్ పల్లి సర్కిల్ మీదుగా రాస్ బిల్డింగ్ వరకు వైసిపి నేతలు కార్యకర్తలు మహిళా నేతలు యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నామినేషన్ వేయు సమయంలో వైసిపి నేత లను కార్యకర్తలను యువతను మహిళా నేతలను పోలీసులు సిఆర్పిఎఫ్ దళాలు పూర్తిస్థాయిలో కట్టడి చేశాయి. దీంతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తో పాటు మరో నలుగురు నామినేషన్ వేసేందుకు ఆర్డిఓ కార్యాలయం లోపల కి వెళ్లారు. ఒక అర్ధగంట తర్వాత పులివర్తి నాని ర్యాలీగా అన్నమయ్య సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి ఆర్డిఓ కార్యాలయం లోపలికి వెళ్లారు. ఇంతలో కూటమి నేతలు కార్యకర్తలు మహిళా నేతలు యువత ఒక్కసారిగా పులివర్తి నానితో పాటు కూటమి నేతలు కార్యకర్తలు మహిళ నేతలు యువత ఒక్కసారిగా పులివర్తి నాని వెంబడి ఆర్టీవో కార్యాలయం మొదటి గేటు వద్దకు చేరుకున్నారు. అక్కడ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉన్నారు. ఇంతలో ఓ పదిమంది వైసిపి కార్యకర్తలు జెండాలు మెడలో కండువాలు వేసుకొని ఆర్డీవో కార్యాలయం మొదటి గేటు వద్దకి చేరుకొని నినాదాలు చేశారు. దీంతో కూటమి నేతలు ఒక్కసారిగా వారిపై విరుచుకుపడ్డారు. వైసిపి కార్యకర్తలను కూటమి కార్యకర్తలు కొట్టడంతో వైసిపి కార్యకర్తలకు చిన్నచిన్న గాయాలు అయ్యాయి. అంతేకాకుండా అటువైపుగా వెళ్తున్న వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కారును కూటమి కార్యకర్తలు పగలగొట్టారు. అంతేకాకుండా ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో ఒకరిద్దరికి గాయాలు అయ్యాయి. దీంతోఒక గంట పాటు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఏపీ పోలీసుల మాత్రం చాకచక్యంగా ఇరువర్గాల మధ్య ఎటువంటి పెద్ద ఘర్షణ చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే సిఆర్పిఎఫ్ దళాలు మాత్రం చోద్యం చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎవరిని కొట్టాలో తెలియని అయోమయ పరిస్థితిలో సిఆర్పి దళాలు పడ్డాయి. ఇంతలో ఇరువర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు ఆర్డీవో కార్యాలయం నుండి బయటకు రావడం వెంటనే వాళ్లు వారి వారి కి సంబంధించిన కార్లలో ఎక్కి వెళ్ళిపోయారు. అయితే ప్రధానంగా ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఏపీ పోలీసు లు చాకచక్యంగా ఇరువు వర్గాలను చెదరగొట్టకుంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది.

# ముస్లిం మైనారిటీల భద్రత టీడీపీతోనే సాధ్యం

- ముస్లిం హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాం
- మహమ్మదీయులకు రాజకీయాలలో ప్రాధాన్యతనిస్తాం
- రాజ్యాంగ ఫలాలను మైనారిటీలకు చేరువ చేస్తాం
- మత విశ్వాసాలను కాపాడుతాం
- ముస్లిం మైనారిటీ మినీ మేనిఫెస్టో ఆవిష్కరణ కార్యక్రమంలో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల వెల్లడి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ముస్లిం మైనారిటీల భద్రత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మహమ్మదీయులకు హామీ ఇచ్చారు. ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గురువారం చిత్తూరులోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గురజాల జగన్మోహన్ నివాసంలో హర్ ముస్లిం టిడిపి- జనసేన కే సాత్ అనే ముస్లిం మైనారిటీలకు సంబంధించిన మినీ మ్యేనిఫెస్టోను వారు ఆవిష్కరించారు. అనంతరం దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగానికి అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లన్ను కల్పించి వారి ఉన్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహమ్మదీల రక్షణకు అన్ని చర్యలు తీసుకొన్న విషయాన్ని ముస్లిం సమాజం గుర్తించాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు చేసే అసత్య ఆరోపణలను మహమ్మదీయులు పరిగణలోకి తీసుకోకూడదని తెలియజేశారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి పాటుపడతామని, ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తామని దగ్గుమళ్ళ ఈ సందర్భంగా తెలిపారు. చిత్తూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను అన్ని రకాల ఆదుకునేందుకే తాము మ్యేనిఫెస్టోను ఆవిష్కరించినట్లు తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలతో పాటు మహమ్మదీయులకు దుల్హన్ పథకం, ముస్లిం కార్పొరేషన్లను, అర్హులైన ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, నూరు భాష ఫెడరేషన్ కు ప్రతి సంవత్సరం 100 కోట్ల కేటాయింపు, హజ్ హౌస్ నిర్మాణం, విదేశీ విద్యా పథకాన్ని అమలుపరచడం, సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలను ఐదు లక్ష వరకు ఇస్లామిక్ బ్యాంకు విధానంలో మంజూరు చేయడం, మసీదులు షాదీ కానాల పునర్నిర్మాణానికి నిధులు కేటాయింపు, ముస్లిం సంక్షేమం కోసం బడ్జెట్లో ఏటా వెయ్యి నుండి 1500 కోట్లు వరకు కేటాయిడం, రాజకీయాలలో ప్రాధాన్యత ఇచ్చి మహమ్మదీయులకు టిడిపి అండగా నిలుస్తుందని ఆయన భరోసానిచ్చారు. ఇవన్నీ కూడా మాటలకే పరిమితం కాకుండా చేతల్లో కూడా చేసి చూపుతామని ఆయన అన్నారు. ముస్లిం సమాజం కూడా ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థన గెలిపించే బాధ్యతను తీసుకోవాలని గురజాల కోరారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ మొదటి నుంచి కూడా తాము తెలుగుదేశం పార్టీ వెంటే ఉన్నామని, ఇప్పుడు కూడా టిడిపిని గెలిపించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అయితే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తమ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు సీకే బాబు, ఏ ఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జనసేన నేత ఆరీఫ్, టిడిపి మైనారిటీ నాయకులు షంషీర్, ఆత్తా బాయ్, జిలానీ, జాఫర్, అన్సర్, గౌస్ బకాష్, మహబూబ్ బాషా, సర్దార్, మున్నా, షరీఫ్, రిజ్వాన్, ఉస్మాన్, కుయా, హకీమ్ గౌష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.





ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని తెలియజేస్తున్న చిత్తూరు ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావు, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

## బిజెపి ఎంపీ అభ్యర్థిగా వి.వరప్రసాదరావు నామినేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** బిజెపి ఎంపీ అభ్యర్థిగా వెలుగలపల్లి వరప్రసాదరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తిరుపతి ఎంపీసప్థానానికి మరో రెండు సెట్లు గురువారం కలెక్టరేట్లో ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ కు నామినేషన్లు పత్రాలు అందజేశారు. ఆయనతోపాటు నవీన్ గుప్తా, అగర్వాల్, ప్రసాద్ ఉన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116